# ఘనంగా శిల్పాబృందావన్‌లో శ్రీ కోదండ రామస్వామి వారి వార్షికోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 14 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10




# వికారాబాద్‌లో.. ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

## - కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
## - కలెక్టర్ దీపక్ తివారీ

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13( ప్రజా జ్యోతి): రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎల్పీజీ డీలర్లు, వివిధ శాఖల అధికారులతో గ్యాస్ నిల్వలు, సరఫరాపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో గృహ అవసరాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల వసతి గృహాలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. గతంలో మాదిరిగానే బుకింగ్ ప్రకారం గ్యాస్ సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి గ్యాస్ బుక్ చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ బ్లాక్ మార్కెట్

# చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

## -ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి: ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు, కుమ్మరికుంట చెరువుల్లో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వాకర్స్ మాట్లాడుతూ ఇక్కడికి వాకింగ్ రావాలంటే దోమల వల్ల మాకు ఎక్కడ విషరోగాలు వస్తాయో అని బయపడుతున్నామని అన్నారు. ఇట్టి దోమల ప్రభావం వల్ల చాలామంది ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్ రావడానికి జంకుతున్నారు అని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత భారస ప్రభుత్వంలో ప్రజ సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగింది. అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నం అయ్యే లార్వాను అరికట్టడానికి వేలాది గంబూజియా జాతికి

# కంటోన్మెంట్‌లో స్వచ్ఛతే లక్ష్యం: బానుక నర్మద మల్లికార్జున్

## - చెత్త సేకరణ వాహనదారులతో కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో సమీక్షా సమావేశం



**బోయినపల్లి, మార్చి 13. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతంలో స్వచ్ఛతను లక్ష్యంగా పెట్టుకుని చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ అన్నారు. మడ్‌ఫోర్డ్‌లోని కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో చెత్త సేకరణ



# ఫోర్త్ సిటీ అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ఉన్న సిటిని కాపాడుకోలేక తంటాలు

# చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు, కుమ్మరికుంట చెరువుల్లో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వాకర్స్ మాట్లాడుతూ ఇక్కడికి వాకింగ్ రావాలంటే దోమల వల్ల మాకు ఎక్కడ విషరోగాలు వస్తాయో అని బయపడుతున్నామని అన్నారు. ఇట్టి దోమల ప్రభావం వల్ల చాలామంది ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్ రావడానికి జంకుతున్నారు అని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత భారస ప్రభుత్వంలో ప్రజ సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగింది. అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నం అయ్యే లార్వాను అరికట్టడానికి వేలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను చెరువులోకి వదలడం వల్ల అవి లార్వాను మింగేయడం జరిగింది. తద్వారా దోమల వ్యాప్తి అరికట్టడం జరిగింది. అలాగే డ్రోన్ పరిజ్ఞానం ఉపయోగించి చెరువు మధ్యలోకి వెళ్లడం సాధ్యం కాని చోట్ల కూడా దోమల నివారణకు మందులు చల్లడం జరిగింది అని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాల మీద దృష్టి పెట్టకుండా చెరువుల్లో పెరుకుపోతున్న గుఱ్ఱపుడెక్క ఆకును తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తుంది. ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న హులుకులేదు పలుకులేదని అన్నారు. ప్రస్తుతం ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్ కోసం రావాలంటే



దోమల దండయాత్ర వల్ల ఎక్కడ మలేరియా, డెంగీ జ్వరాలు వస్తాయో అని ప్రజలు భయపడుతున్నారు అని అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ తమ పబ్బం గడుపుతున్నారు అని విమర్శించారు. ఇట్టి ప్రభుత్వం ఫోర్త్ సిటీ అని గొప్పలు చెప్పుకుంటు ప్రస్తుతం ఉన్న సీటీని కాపాడుకోలేక తంటాలు పడుతుంది అని అన్నారు. జంటనగారాల అభివృద్ధి గాలికి వదిలారని అన్నారు. సాయంత్రం పూట వాకింగ్ పోతే పక్కవారితో మాట్లాడితే వారి నోట్లోకి దోమలు దూరుతున్నాయి అని అన్నారు. కావున ఇప్పటిఅయిన ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సమస్యల మీద దృష్టి సారించాలని కోరుతున్నాము. అలాగే ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలో చెరువుల్లో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును రెండు, మూడు రోజుల్లో తొలగించి అనంతరం చుట్టుపక్కల కాలనీల దోమల స్ప్రే చేయించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, చెన్నగొని శ్రీధర్ గౌడ్, జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, భాస్కర్ సాగర్, గోరిగె ప్రదీప్ తదితర నాయకులు, చుట్టుపక్కల కాలనీ వాసులు, పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ఉన్న సిటిని కాపాడుకోలేక తంటాలు

## - ఎద్దేవ చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 13 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుమ్మరికుంట చెరువు నిండా గుర్రపు డెక్క పేరుకుపోయి తీవ్రదుర్గంధం వ్యాపించడంతోపాటు దోమల బెడద విపరీతంగా పెరిగిపోయి పరిసర ప్రాంతాల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం కుమ్మరి కుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వాకర్స్ మాట్లాడుతూ ఇక్కడికి వాకింగ్ రావాలంటే దోమల వల్ల మాకు ఎక్కడ విషరోగాలు వస్తాయో అని బయపడుతున్నామని అన్నారు. ఇట్టి దోమల ప్రభావం వల్ల చాలామంది ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ రావడానికి జంకుతున్నారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత భారస ప్రభుత్వంలో ప్రజా సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగింది. అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నం అయ్యే లార్వాను అరికట్టడానికి వేలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను చెరువులోకి వదలడం వల్ల అవి లార్వాను మింగేయడం జరిగింది. తద్వారా దోమల వ్యాప్తి అరికట్టగలిగాము. అలాగే డ్రోన్ పరిజ్ఞానం ఉపయోగించి చెరువు మధ్యలోకి వెళ్లడం సాధ్యం కాని చోట్ల కూడా దోమల నివారణకు మందులు చల్లడం జరిగింది అని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాల మీద దృష్టి పెట్టకుండా చెరువుల్లో పెరుకుపోతున్న గుఱ్ఱపుడెక్క ఆకును తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తుందని విమర్శించారు. ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న ఉలుకు పలుకు లేదని అన్నారు. ప్రస్తుతం ఉదయం సాయంత్రం పూట వాకింగ్ కోసం రావాలంటే దోమల దండయాత్ర వల్ల ఎక్కడ మలేరియా, డెంగీ జ్వరాలు వస్తాయో అని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. కొందరు కాంగ్రెసు నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ తమ పబ్బం గడుపుతున్నారు అని విమర్శించారు. ఇట్టి ప్రభుత్వం ఫోర్త్ సిటీ అని గొప్పలు చెప్పుకుంటు ప్రస్తుతం ఉన్న సీటీని కాపాడుకోలేక తంటాలు పడుతుందని అన్నారు. జంటనగారాల అభివృద్ధి గాలికి వదిలారని అన్నారు. సాయంత్రం పూట వాకింగ్ పోతే పక్కవారితో మాట్లాడితే వారి నోట్లోకి దోమలు దూరుతున్నాయి అని అన్నారు. కావున ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సమస్యల మీద దృష్టి సారించాలని కోరుతున్నాము. అలాగే ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలో చెరువుల్లో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును రెండు, మూడు రోజుల్లో తొలగించి అనంతరం చుట్టుపక్కల కాలనీల దోమల స్ప్రే చేయించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, కాలనీ వాసులు, పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

## - 1530మంది పరీక్షలు రాయనున్న విద్యార్థులు

## -మండల విద్యాధికారి కమలాకర్

**శామీర్ పేట్, మార్చి 13, (ప్రజాజ్యోతి** నేటి నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు శామీర్ పేట్ మండల విద్యాధికారి కమలాకర్ తెలిపారు. మండలంలోని 7పరీక్ష కేంద్రాల్లో 25 పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమయ్యారన్నారు. మండలంలో 1530 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం వైద్య సౌకర్యం విద్యుత్ సౌకర్యం కల్పించారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు తో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144సెక్షన్ విధించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని 7పరీక్ష కేంద్రాలు శామీర్ పేట్, తూముకుంట, అలియాబాద్, హాకింపేట్ స్పోర్ట్స్ స్కూల్, తూముకుంట విజ్ఞాన భారతి, మజీద్ పూర్ శ్రీ టీ చైతన్య, అలియాబాద్ సెంట్ జోసెఫ్ హైస్కూల్ లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఏవైనా అనుమానాలు ఉంటే ం91 7893276636నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని మండల విద్యాధికారి కమలాకర్ తెలిపారు.



# ఘనంగా శిల్పాబృందావన్ లో శ్రీ కోదండ రామ స్వామి వారి వార్షికోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని శిల్పా బృందావన్ కాలనీలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి వారి వార్షికోత్సవాన్ని శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రబెల్లి సతీష్ రావు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతుని వేడుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రుడయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, తూమ్ శ్రావణ్ కుమార్, భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి వార్షికోత్సవని విజయవంతం చేశారు.

# దామరగిద్దలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు దామరగిద్దలో గురువారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రాంచందర్, హనోక్ ఆనంద్, భీంరాజ్, ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఫామ్ హౌస్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, తాళ్ళపల్లి నర్సిములు, పైండ్ల మధుసూదన్ రెడ్డి, అడ్వకేట్ గోపాల్ గౌడ్, టీచర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కేశంపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల రెడ్డి సంగం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తాలూకా రెడ్డి సంఘం అధ్యక్షులు కొప్పుల మధుసూదన్ రెడ్డి అధ్యక్షతనలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గానికి కేశంపేట గ్రామానికి చెందిన తలసాని రంగారెడ్డి నీ ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడు గా ఎన్నుకున్నారు తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన బిస్సా. కరుణాకర్ రెడ్డి ని కోశాధికారిగా పోచారం జగన్ రెడ్డి ఉపాధ్యక్షులు పోమల్ పల్లి గ్రామానికి చెందిన బుర్రి భూపాల్ రెడ్డి సుందరాపురం గ్రామానికి చెందిన వారం భాస్కర్ రెడ్డిన ఎన్నుకొన్నారు అదేవిధంగా సంఘటిత కార్యదర్శిగా కర్రెడ్ల నరేందర్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా కొట్టం వెంకటరెడ్డి వడ్డేపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు రెడ్డి కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు తలసాని రంగారెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి రెడ్డి సంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు పేరుపేరునా రెడ్డి సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం కోశాధికారి నరసింహారెడ్డి కేశంపేట మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి నాయకులు మోహన్ రెడ్డి రామ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి కృష్ణారెడ్డి వెంకట్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఈశ్వర్ రెడ్డిలతో పాటు ఆ గ్రామాల సంఘం నాయకులు పాల్గొన్నారు

## చేవెళ్ల చైర్మన్, కౌన్సిలర్‌కు విగ్నేష్ గౌడ్ సన్మానం



**చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డిని బీఆర్ఎస్ యువ నాయకుడు కందికొండ విగ్నేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరికీ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### - ఆలూరు సర్పంచ్ భాగ్యమ్మ శేఖర్ గౌడ్

### - విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



చేవెళ్ల, మార్చి 13 (ప్రజా జ్యోతి): పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆలూరు గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ శేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలం ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు తదితర పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు భయభ్రాంతులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్ష సామాగ్రి అందజేసిన సర్పంచుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు, సీఆర్పీ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తజన సందోహం నడుమ వైభవంగా కళ్యాణోత్సవం



**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** భక్తజన సందోహం నడుమ భక్తి భావం సంతరించుకోగా భక్తిశ్రద్ధలతో కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల పాలిట కొంగుబంగారంగా తిరుమలేశుని గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి అలివేలు మంగా కల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణాల, వాయిద్యాల నడుమ పట్టు వస్త్రాలు అలంకరించి ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణం భక్తజన సందడి నడుమ వైభవంగా జరిగింది. వివాహాన్ని తిలకించేందుకు భక్తజనులు వేలాదిగా తరలివచ్చారు. యాచారం పరిసర ప్రాంతాల్లో వెంకటేశ్వర నామం మార్మోగింది. కల్యాణోత్సవంలో సర్పంచ్ మస్కు అనిత శరణం, ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి వెంకట్ రెడ్డి, నాయిని సుదర్శన్ రెడ్డి, ఉప్పల భాస్కర్, భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం

### ఎంఈఓ పాండురంగారెడ్డి

### నేటి నుంచి పకడ్బందీగా పది పరీక్షలు

**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ పాండురంగారెడ్డి చెప్పారు. మండల వ్యాప్తంగా మొత్తం 4 పరీక్ష కేంద్రాల్లో 824 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరిండెంట్, ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మరియు 37 మంది ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణ విధుల్లో పాల్గొంటున్నారని చెప్పారు. విద్యార్థులు నిర్దేశించిన వ్యవధి కంటే ముందే పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలన్నారు. ఇంటర్నెట్ నుంచి డౌన్లోడ్ చేయబడిన హాల్ టికెట్స్ కూడా అనుమతించనున్నట్లు చెప్పారు పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో పకడ్బందీగా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు.

## ఓల్డ్ ఆల్వాల్‌లో స్పోర్టేరి గేమ్ ఆన్" బ్యాడ్మింటన్ అరేనా ఘన ప్రారంభం

### - యువతకు క్రీడలలో కొత్త వేదిక

### - మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

**అల్వాల్ మార్చ్13 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ ఆల్వాల్‌లోని గణేష్ పంచశీల్ ఎన్‌క్లేవ్, రోడ్ నెం. 2లో నూతనంగా నిర్మించిన (స్పోర్టేరి గేమ్ ఆన్" బ్యాడ్మింటన్ ారతీవఖు ను ఘనంగా ప్రారంభించారు. ఈ బ్యాడ్మింటన్ అరేనా ప్రాంతంలోని యువత మరియు క్రీడాభిమానులకు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేందుకు ఉత్తమ వేదికగా నిలుస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 & 191 ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్, మాజీ ఎమ్మెల్సీ సంతోష్, సినీ నటుడు ప్రభాస్ శ్రీను పాల్గొని అరేనాను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిన ప్రముఖ నాయకుడు శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారు అనివార్య కారణాల వల్ల రాలేకపోయినా, అకాడమీ విజయవంతంగా కొనసాగాలని తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త బ్యాడ్మింటన్ సదుపాయం యువతకు శిక్షణ మరియు క్రీడా ప్రతిభను పెంపొందించుకునే మంచి వేదికగా ఉపయోగపడుతుందని



నిర్వాహకులు తెలిపారు. అకాడమీ యజమానులు ప్రీతమ్, చరణ్, అలాగే స్థానిక నివాసితులు ప్రమోద్, శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నాగేశ్వరరావు, దేవా, సంపత్ యాదవ్, వెంకటేష్, నవీన్ యాదవ్, దిడ్ల స్వామి, ప్రసాద్, ప్రవీణ్ అన్నా, కేబుల్ శేఖర్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రెసిడెన్సీ కాలనీలో కాలనీ సభ్యులు మరియు స్థానిక నివాసితులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని నివాసితులు కోరగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఆమోదం పొందేలా ప్రయత్నిస్తానని

## పేద ముస్లిం కుటుంబాలకు 'ఈద్ కా తోఫా' కిట్లు పంపిణీ..

### - మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి..



**కాప్రా, మార్చి 13 (ప్రజాజ్యోతి)** కాప్రా డివిజన్‌లో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న "ఈద్ కా తోఫా" కిట్లను పంపిణీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కాప్రాలోని మస్జీద్–ఈ–ఫఖ్రూల్ ఇస్లాం మసీద్ లో ముస్లిం సోదర సోదరీమణులకు ఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం కుటుంబాలకు "ఈద్ కా తోఫా" కిట్లను అందజేస్తోందన్నారు.

కాప్రా డివిజన్ లోని ప్రతి పేద ముస్లిం కుటుంబానికి ఈ కిట్లు అందేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మహమ్మద్ ఇలియాజ్ మరియు మహమ్మద్ తాహెర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగిందనీ తెలిపారు. మసీద్ ముస్లిం సంక్షేమ సంఘం కార్యక్రమంలో కొబ్బరినూరి నాగశేషు, విఠల్ నాయక్, పూర్ణ యాదవ్, పడమటి మల్లారెడ్డి, పొట్టు బాబురావు, పబ్బతి నరేందర్ గౌడ్, జి. సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, టిల్లు యాదవ్, జగదీష్ గౌడ్, మురళీ, తోటకూర శ్రీకాంత్, రిజ్వాన్ ఖాన్, కే. రాజు, షాబుద్దీన్, ఏ. శ్రీనివాస్, మహమ్మద్ ఆరిఫ్, లక్ష్మీ, జ్యోతి, ప్రశాంత్ గౌడ్, ఇమ్రాన్, తరుణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.




## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం. వై. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత ఉచిత హెల్త్ క్యాంప్

### -విద్యార్థులకు విద్యతో పాటు వారి ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 13(ప్రజా జ్యోతి )** సురారం కాలనీలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో ఉచిత హెల్త్ కేర్ ఫస్ట్ ఎయిడ్ క్యాంప్ ఘనంగా నిర్వహించిన. ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వజ్ర హాస్పిటల్‌కు చెందిన డా. జి. ప్రకాష్ , డా. ప్రవీణ్ పాల్గొని విద్యార్థులు,తల్లిదండ్రులకు ఆరోగ్య పరిరక్షణ, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్స్) యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు విద్యార్థులను పరీక్షించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అలాగే మంచి ఆహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి మందులు కూడా అందజేశారు. ఈ వైద్య శిబిరం ఉచితంగా నిర్వహించడం విశేషంఅదేవిధంగా ప్రతి విద్యార్థికి ఒక సంవత్సరం పాటు ఉపయోగపడే హెల్త్ కార్డ్ కూడా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ హెల్త్ కార్డ్ ద్వారా విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేసి, వారికి అవసరమైన సమయంలో వైద్య సలహాలు పొందే అవకాశం కల్పించనున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఈ విధమైన ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేస్తున్న మొదటి నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కావడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా స్లమ్ ప్రాంతాల్లో నివసించే పిల్లలు వారి తల్లిదండ్రులకు ఇలాంటి వైద్య సేవలు అందడం చాలా అవసరం. ఈ కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణ అందుతుందని నేను నమ్ముతున్నాను అని అన్నారు. అలాగే ఈ కార్యక్రమం భాగంగా ప్రతి వారం హెల్త్ క్యాంప్ నిర్వహించి, ఏ పాఠశాలకు చెందిన విద్యార్థులైనా వారి తల్లిదండ్రులైనా వచ్చి వైద్య సేవలను పొందేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వారి ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని, ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు తమ భవిష్యత్తును విజయవంతంగా నిర్మించుకోగలరు. అందుకే ఈ హెల్త్ కేర్ ఫస్ట్ ఎయిడ్ యూనిట్‌ను ప్రారంభించి ప్రతి వారం హెల్త్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నాం. విద్యార్థులు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 13(ప్రజా జ్యోతి )** వేసవికాలం ఆరంభంలోనే తాగునీటిని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జగద్గిరి గుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆరోపించారు. జగద్గిరిగుట్ట డివిజన్ ఆర్ జి కే కాలనీలో గత రెండు నెలల నుండి మంచినీటి సరఫరా చేయడం లేదని కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కాలనీవాసులతో కలిసి జగద్గిరిగుట్ట జలమండలి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రోజు విడిచి మూడు గంటల పాటు నిరవధికంగా మంచినీటి సరఫరా చేసి స్థానిక ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తుందని అది కూడా కేవలం ఒక గంట పాటు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మార్చి నెలలోనే తాగునీటి కొరత ఉంటే ఏప్రిల్, మే మాసంలో పరిస్థితిని అంచనా వేస్తేనే భయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప



వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మపురి అంజయ్య. నాయకులు భూపతి రెడ్డి. పరశు రాములు వెంకటస్వామి గౌడ్., నరసింహారెడ్డి హనుమంతు బ్రహ్మాచారి. సంపత్ రెడ్డి సునీల్ రెడ్డి. కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతతోనే మానవాళి మనుగడ

## --మున్సిపల్ చైర్మన్ జాం. రవి



**శామీర్ పేట్, మార్చి 13,(ప్రజాజ్యోతి)** పరిశుభ్రతను కాపాడితేనే మన కుటుంబ ఆరోగ్యమే కాదు, సమాజ ఆరోగ్యానికి పునాది పడుతుందనీ మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ జాం. రవి అన్నారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని మూడుచింతలపల్లి లక్ష్మాపూర్ 3,4,5వార్డులలో స్థానిక కౌన్సిలర్ లతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాలకు సహకరించాలని సూచించారు.అందరూ కలసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని,తద్వారా సరికొత్త ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్,వార్డు కౌన్సిలర్ లు చిన్నలచ్చ సరితా శ్రీనివాస్ గౌడ్, కటికల శ్రీవాణి వైద్య నాథ్ , ర్యాకల నీరజ్ గౌడ్, కౌన్సిలర్ నవీన్, మేనేజర్ ఉష, శానిటరీ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్,మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ నాగరాజు, కటికల గోపి, నాయకులు చిత్తయ్య గౌడ్,మంద స్వామి,కిసరి నర్సిములు,బండి రవి, సింగం సత్యనారాయణ, శావ్‌కారి, కీసరి వెంకటేష్, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాలి

## -గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని
## - ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు

**కేశంపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)** కేశంపేట ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పంచాయతీరాజ్ చట్టం అమలు గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ను ఎలా వినియోగించుకోవాలి అదేవిధంగా గ్రామపంచాయతీలలో గ్రామసభలు క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా చూడాలని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల ను అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలను సక్రమంగా అందే విధంగా చూడాలని ఆయన కోరారు గ్రామపంచాయతీ లలో ఏ కొరత రాకుండా చూసుకోవాలని తెలిపారు అందరూ సమిష్టిగా కృషి చేసి గ్రామాలను అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు 90 మంది వార్డు సభ్యులు 10 గ్రామ పంచాయతీల వార్డ్ సభ్యులకు వెంకటయ్య గౌడ్ జగన్



రమాదేవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు అధికారుల సూచన మేరకు సూచ తప్పకుండా పనిచేయాలని ఆయన కోరారు అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు

# కవిత అక్క జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ

**అల్వాల్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి జన్మదినం పురస్కరించుకొని, జాగృతి యువజన విభాగం సభ్యులు వరికుప్పల గంగాధర్ ఆధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గంలోని కూల్సుంపురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం మరియు రాష్ట్ర భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందుకే విద్యార్థులు కష్టపడి చదివి తెలంగాణ రాష్ట్రానికి, తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ మహిళలు, యువత అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న కవిత అక్క గారి ఆశయాలు నెరవేరేలా మనమంతా ముందుండి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుక్మిణి దేవి, ఉపాధ్యాయులు గణేష్, ఆశా, నియోజకవర్గ జాగృతి యువజన విభాగం అధ్యక్షులు లావణ్య యాదవ్, లీగల్ సెల్ మెంబర్ రేణుక యాదవ్, రమేష్, ఎల్లేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# హరీష్‌రావును కలిసిన కౌన్సిలర్ సువర్ణ చందు



**చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ డప్పు సువర్ణ చందు సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊరడి నరసింహులు, రమేష్ గుప్తా, యాదయ్య, ప్రవీణ్, రాజు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి శశుపాల్, రమేష్, మాజీ ఉపసర్పంచ్ విట్టలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## వార్డు సభ్యులు పోలే శివ, కంబాలపల్లి విప్లవ్

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** కొత్తపల్లి జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు 3, 4, వార్డు సభ్యులు పోలే శివ, కంబాలపల్లి కుమార్ పరీక్ష ప్యాడ్లు ,మరియు పెన్నులు పంపిణీ చేశారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి ఇష్టంతో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కచ్చితంగా తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. పదో తరగతి విద్యార్థులు 100% రిజల్ట్ తీసుకొచ్చి పాఠశాలకి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులంతా ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు ఆల్ ద బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో నీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలపై హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీని కలిసిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రాంతంలో నీటి సరఫరా మరియు మురుగు కాలువల అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ మరియు ఆమోదం పొందిన పనులపై మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు హెచ్ఎండబ్ల్యూఎస్-ఎస్‌బీ ఎండీ అశోక్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్వాల్ పరిధిలో ఉన్న వివిధ కాలనీలలో నీటి సరఫరా మరియు డ్రైనేజీ సమస్యలపై సమగ్రంగా చర్చించి, వాటి త్వరితగతిన పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సంపత్ చిట్టారి కాలనీ మరియు బండబస్తీ ప్రాంత ప్రజలకు తక్షణమే కొత్త వాటర్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని కూడా సమర్పించారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున స్థానిక ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అల్వాల్ ప్రాంత ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత నక్క సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు

## - భారీగా తరలివచ్చిన అభిమానులు



**శామీర్ పేట్, మార్చి 13, (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ కుమారుడు నక్క సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు శామీర్పేటలోని ఓ ప్రైవేట్ వెంచర్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై సందీప్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా భారీ కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం అభిమానులు పూలమాలలు వేసి సందీప్ గౌడ్ ను సన్మానించారు.

**ప్రజాసేవలో యువనాయకుడు ముందుండాలి**

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ యువ నాయకుడిగా సందీప్ గౌడ్ భవిష్యత్తులో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి,ఆర్ టి ఏ మెంబర్ జైపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు,మూడు చింతలపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు రమేష్, కౌన్సిలర్ లు మెరుపాటు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, జెగ్రిపోతుల నర్సింలు,యంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో నీటి పైప్‌లైన్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ మ్యాచ్ 13 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రాంతంలోని డేవిడ్స్ కిచెన్ సమీపంలోని టీ జంక్షన్ వద్ద జరుగుతున్న నీటి పైప్‌లైన్ పునరుద్ధరణ పనులను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని తెలుసుకుని, పనులు వేగంగా పూర్తి చేసి స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా కొనసాగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎవీఔబాదీ డీజీఎం వెంకటేశ్వర్లు, శేఖర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు

# అనుమానాస్పద స్థితిలో గృహిణి మృతి



**అబ్దుల్లా పూర్ మెట్టు మార్చి 13 (ప్రజాజ్యోతి)** అనుమానాస్పద స్థితిలో ఓ గృహిణి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పసువ ాముల గ్రామం వినాయక నగర్ కాలనీకి చెందిన పనస ఉమారాణి(39) అని గృహిణి ఇంటి పనులను చక్కబెట్టుకునే క్రమంలో భాగంగా బాత్రూం పైకప్పు పై ఉంచిన చీపురును తీసుకోవడానికి నిచ్చెన వేసుకొని ఎక్కిన సమయంలో పైన ఉన్న ఒక పెయింట్ డబ్బా ఆమెపై పడింది. దీంతో సదరు గృహిణి నిచ్చెన పైనుండి క్రింద పడిపోయి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం యశోద ఆసుపత్రికి తరలించగా డ్యూటీలో ఉన్న వైద్యులు ఆమెను పరీక్షించి అప్పటికే సదరు మహిళ మృతి చెందినట్లు నిర్ధారించారు. సదరు మృతురాలి కుమార్తెలు తమ తల్లి మరణం పై పలు అనుమానాలు వ్యక్తం చేశారు.ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపడుతున్నట్లుగా ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

# కంటోన్మెంట్‌లో స్వచ్ఛతే లక్ష్యం : బానుక నర్మద మల్లికార్జున్

## - చెత్త సేకరణ వాహనదారులతో కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో సమీక్షా సమావేశం

**బోయినపల్లి, మార్చి 13. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతంలో స్వచ్ఛతను లక్ష్యంగా పెట్టుకుని చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ అన్నారు. మడ్‌ఫోర్డ్‌లోని కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో చెత్త సేకరణ వాహనదారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్,కంటోన్మెంట్ బోర్డు సి.ఈ.ఓ అరవింద్ కుమార్ ద్వివేది తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ ముందుగా చెత్తను సేకరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న వాహనదారులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఇంటికీ వెళ్లి చెత్తను సేకరించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని వాహనదారులకు సూచించారు.చెత్త సేకరణ వాహనదారుల అసోసియేషన్ కంటోన్మెంట్ బోర్డుతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతి వాహనదారుడు 200 ఇళ్ల నుంచి చెత్తను సేకరించాల్సి ఉందని తెలిపారు. 80 వాహనాలకు ఒప్పందం చేసుకున్నప్పటికీ ప్రస్తుతం కేవలం 52 వాహనాలే తిరుగుతున్నాయని, వెంటనే ఒప్పందం ప్రకారం మిగతా వాహనాలను కూడా నడపాలని ఆమె అన్నారు. ప్రస్తుత



జనాభాకు అనుగుణంగా సుమారు 160 వాహనాలు అవసరమవుతాయని పేర్కొన్నారు.కంటోన్మెంట్ బోర్డు కూడా మరిన్ని వాహనాలను పెంచి చెత్త సేకరణను మెరుగుపరచాలని, ప్రజలు కూడా శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి రోడ్లపై చెత్త వేయకుండా ఉండేలా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. శుభ్రత ఉంటే రోగాలు కూడా దరిచేరవని, వాహనదారులు విధిగా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించాలని అన్నారు. వాహనదారుల సమస్యలను కూడా పరిష్కరించేందుకు కంటోన్మెంట్ బోర్డు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో హెల్త్, శానిటేషన్ సూపరింటెండెంట్లు దేవేందర్, మహేందర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు అశుతోష్ చౌహాన్, పుష్పేందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

## - మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**బోయినపల్లి, మార్చి 13. (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీతో పాటు ఇఫ్తార్ విందులు నిర్వహించేవారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులను పూర్తిగా విస్మరించిందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో




ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందని, మసీదులు మరియు ఈద్గాల వద్ద ఎలాంటి అభివృద్ధి పనులు, మరమ్మత్తులు చేపట్టలేదని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా రంజాన్ తోఫా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెలరోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ హుస్సేన్ గౌసియా బేగం, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నరేంద్ర గౌడ్, జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, ఎజాస్, కర్రె జంగయ్య, గడ్డం నరసింహ, బుర్ర యాదగిరి, పోచయ్య, శైలేష్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ ఘన ప్రారంభం




2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో ఖమ్మం లో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవం తో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు, ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ,"ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ: ౨ "ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు. ౨ "మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు. రూ. 99 నుంచి ప్రారంభమై రూ. 1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 9--10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది. ఖమ్మం జిల్లా ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్రమంలో డైరక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

**- విద్యార్థులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**- అధిక ఫీజుల వసూళ్లపై విచారణ జరపాలని డిమాండ్**

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్**



**మొయినాబాద్ : మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** విద్యార్థులపై దాడి చేసిన గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మొయినాబాద్‌లోని గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ముందు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల నుండి కంసాలిడేషన్ ఫీజుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జేఎన్టీయూకు విద్యార్థులు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అహ్మద్ జీషన్, అతని సహాయకుడు ప్యూన్ మల్లేష్ కలిసి విద్యార్థులను గదిలో బంధించి తీవ్రంగా దాడి చేసినట్లు ఆరోపించారు. సి.ఎస్.ఈ మూడో సంవత్సరం చదువుతున్న మహమ్మద్ సాదిక్, వి. కృతిక్ రెడ్డి, హైమత్ అబ్రార్, నితీష్ కుమార్, సంతోష్ అలాగే సి.ఎస్.డి మూడో సంవత్సరం విద్యార్థులు ఉదయ్, హజరత్‌లపై అధ్యాపకుల సమక్షంలో దాడి జరిగిందని తెలిపారు. ఈ ఘటన విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందన్నారు. జేఎన్టీయూ మరియు గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల అధికారులు కుమ్మక్కై విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్, మండల అధ్యక్షుడు రేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ కంటోన్మెంటే లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీగణేష్

**-చెత్త సేకరణ వాహనదారులతో కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో సమీక్షా సమావేశం**



**బోయినపల్లి, మార్చి 13. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో చెత్త సేకరణ చేస్తున్న వాహనదారులతో శుక్రవారం మడ్‌ఫోర్డ్‌లోని కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సి.ఈ.ఓ అరవింద్ కుమార్ ద్వివేది కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ముందుగా చెత్తను సేకరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న వాహనదారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించాలని, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. చెత్త సేకరణ వాహనదారుల అసోసియేషన్ కంటోన్మెంట్ బోర్డుతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతి వాహనదారుడు 200 ఇళ్లకు వెళ్లి చెత్తను సేకరించాల్సి ఉందని తెలిపారు. 80 వాహనాలకు ఒప్పందం చేసుకున్నప్పటికీ ప్రస్తుతం కేవలం 52 వాహనాలే తిరుగుతున్నాయని, వెంటనే ఒప్పందం ప్రకారం మిగతా వాహనాలను కూడా నడపాలని అన్నారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా సుమారు 160 వాహనాలు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. కంటోన్మెంట్ బోర్డు కూడా మరిన్ని వాహనాలను పెంచి చెత్త సేకరణను మెరుగుపరచాలని, ప్రజలు కూడా శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి రోడ్లపై చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. క్లీన్ కంటోన్మెంటే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. శుభ్రత ఉంటే రోగాలు దరిచేరవని, వాహనదారులు విధిగా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించాలని, వారి సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కంటోన్మెంట్ ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో పాటు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, హెల్త్, శానిటేషన్ సూపరింటెండెంట్లు దేవేందర్, మహేందర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు అశుతోష్ చౌహాన్, పుష్పేందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# 4 లక్షల విలువైన ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**-బొల్లారం సదర్ బజార్‌కు చెందిన చిన్నారి చికిత్సకు ప్రభుత్వ వైద్య సహాయం**



**బోయిన్‌పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు--8 బొల్లారం సదర్ బజార్ ప్రాంతానికి చెందిన గుండారం శ్రీనివాస్ కుమార్తె చిత్రకు అత్యవసర వైద్యం అవసరమవడంతో ఆమెను కుటుంబ సభ్యులు నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు చిత్రకు వెంటనే శస్త్రచికిత్స అవసరమని సూచించడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులు ప్రభుత్వ సహాయం కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సంప్రదించారు. వారి సమస్యను వెంటనే గుర్తించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ తన కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు పంపించి వైద్య సహాయం మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 4 లక్షల విలువైన ఎల్ఓసీ ను శుక్రవారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో చిత్ర తండ్రి శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే శ్రీగణేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందుతున్న వైద్య సహాయాన్ని అవసరమైన ప్రతి కుటుంబం పొందేలా తన కార్యాలయం ఎప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. చిత్ర త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యకరమైన జీవితం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నాగేందర్ యాదవ్, మురళీ ముదిరాజ్, వైష్ణవి యాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**- పరీక్షల్లో విజయాలు సాధించాలని ఆకాంక్ష**

**- చిలుకూరు 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్ సందేశం**



**మొయినాబాద్: మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** శనివారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ చిలుకూరు 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన విద్యార్థులు తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ధైర్యం చెబుతూ వారికి మానసికంగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సమయానికి ఆహారం తీసుకోవడం, సరిపడా విశ్రాంతి తీసుకోవడం కూడా ఎంతో అవసరమని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో పాల్గొనే ప్రతి విద్యార్థి మంచి ప్రతిభ కనబరిచి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె కోరుకున్నారు.

# రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు**



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి):** రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముద్దపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ ప్యాలెస్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనంపల్లి హనుమంతరావు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత్ రావు మాట్లాడుతూ రంజాన్ పండుగ ఉత్సవాన్ని ముస్లిం సోదరులు ప్రజలలో మమేకమై పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, వెంకటేశ్వర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన?? కార్యదర్శి రఘు గౌడ్, కోశాధికారి శంకర్రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్పీ పరశురాం, పంతం వెంకటేశ్వర్లు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పదో తరగతి పరీక్షలు... చేవెళ్లలో ఏర్పాట్లు పూర్తి

**- మండల విద్యాధికారి పురందాస్**

**చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి)**

రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలకు చేవెళ్ల మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి పురన్ దాస్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల, మున్సిపల్ పరిధిలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చేవెళ్ల ప్రభుత్వ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ ఆలూరు, శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లతో పాటు టీఎస్ మోడల్ స్కూల్‌లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేంద్రాల్లో మొత్తం 792 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, విద్యుత్, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించడంతో పాటు పరీక్షలు సజావుగా సాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి పురన్ దాస్ తెలిపారు.

## భౌరంపేట్ లహరి గ్రీన్ పార్క్ కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్ మార్చ్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లోని లహరి గ్రీన్ పార్క్ కాలనీ లో గల సమస్యల గురించి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద విన్నవించుకోగా ఈరోజు వారు స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు. అనంతరం వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. దాదాపు 1000 కుటుంబాల వరకు ఉండే ఈ కాలనీ లో రోడ్డు, స్ట్రీట్ లైట్స్, వాటర్ మరియు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు తెలుపగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. కాలనీ లో గల రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కారం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటానని తెలియజేసారు. తప్పకుండా కాలనీ కి అన్ని వసతులు కల్పించేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి ఎస్ నాయకులు బెంబెడి బుచ్చిరెడ్డి , ధర్మారెడ్డి , మురళీ యాదవ్ , విష్ణువర్ధన్ రెడ్డి , కామేశ్వరరావు మరియు కాలనీ సెక్రటరీ వి. శ్రీనివాస్ రావు, ఆర్గనైసింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, మురళి కృష్ణ, ప్రశాంత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 13(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాంధీనగర్ లోని (రాయల్ ప్యాలెస్ లో ) శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు భేధాలు మరచి, ప్రేమను పంచి సోదరభావాన్ని పెంపొందించిమత సామరస్యం, ఐక్యత, ఆనందాన్నిఆధ్యాత్మికను అందించే పవిత్ర మాసంలోజరిగే ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరలతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు..అదేవిధంగా జగద్గిరిగుట్ట లోని ( శ్రీనివాస్ నగర్ లో) సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో సైతం మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు...అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , నక్క ప్రభాకర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు...

## పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ : ముద్దం నరసింహ యాదవ్

### -భయాందోళనలు లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



**బోయిన్‌పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి):** శనివారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ ఓల్డ్ బోయినపల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన విద్యార్థులు తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొంటూ ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ధైర్యం చెబుతూ వారికి మానసికంగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సమయానికి ఆహారం తీసుకోవడం, సరిపడా విశ్రాంతి తీసుకోవడం కూడా ఎంతో అవసరమని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో పాల్గొనే ప్రతి విద్యార్థి మంచి ప్రతిభ కనబరిచి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ముద్దం నరసింహ యాదవ్ ఆకాంక్షించారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలి




**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 13(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ లోని జి స్కూల్ లో అరోరాస్ లీగల్ సైన్స్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్లెం. నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమని అన్నారు. సమాజంలో న్యాయం సమానత్వం నెలకొనాలంటే యువత చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు తమ హక్కులు, చట్టపరమైన రక్షణ గురించి తెలుసుకోవడం ద్వారా సమాజంలో ధైర్యంగా ముందుకు అడుగు వేయవచ్చునని అన్నారు. విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం సమాజం కూడా నష్టపోతుందని అవగాహన కల్పించారు. విద్య మంచి విలువలు చట్టాలపై అవగాహనతోనే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి లీగల్ అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచడంతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన అరోరాస్ లీగల్ సైన్స్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం అరోరా కాలేజీ ప్రిన్సిపాల్ యాదగిరి, హై కోర్ట్ రిజిస్టర్ మంజుల,జీ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణ దేవి శ్రీవాస్తవ్,డైరెక్టర్లు డాక్టర్. సామ సురేందర్, డాక్టర్. అనంతరెడ్డి, డాక్టర్. నాగేంద్ర బాబు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు

### -పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్ల మూసివేయాలి

### --కమిషనర్ అవినాష్ మహంతి



**శామీర్ పేట్, మార్చి,13, (ప్రజాజ్యోతి)** పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ సిద్ధమైంది. పరీక్షల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షల పవిత్రతను కాపాడేందుకు కమిషనరేట్ పరిధిలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (దీచీూా) సెక్షన్ 163 (గతంలో 144 సెక్షన్) కింద నిషేధాజ్ఞలు విధిస్తూ కమిషనర్ అవినాష్ మహంతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**200 మీటర్ల పరిధిలో ఆంక్షలు**

పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడడాన్ని కఠినంగా నిషేధించారు. ఈ ఆంక్షలు మార్చి 14వ తేదీ ఉదయం 6 గంటల నుండి ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని పోలీసులు స్పష్టం చేశారు. అయితే విధుల్లో ఉన్న పోలీసులు, మిలిటరీ సిబ్బంది, హోమ్ గార్డులు, విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్‌లు మరియు అంత్యక్రియల ఊరేగింపులకు ఈ నిబంధనల నుండి మినహాయింపు ఉంటుంది.

**జిరాక్స్ సెంటర్ల మూసివేత:**

పరీక్షల్లో అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలోని (100 మీటర్ల పరిధిలో) అన్ని ఫోటోకాపీ (జిరాక్స్) మరియు ఇంటర్నెట్ సెంటర్లను మూసివేయాలని కమిషనర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ కేంద్రాలు మూసి ఉంచాలని సూచించారు.

**కఠిన చర్యలు తప్పవు**

నిబంధనలను అతిక్రమించి పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడినా లేదా అనుమతి లేకుండా జిరాక్స్ సెంటర్లు తెరిచినా సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం

### - మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి

### - చేవెళ్లలో ఇంటి నిర్మాణానికి శ్రీకారం



**చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతుందని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని 17 వ వార్డులో దుర్గ అనే లబ్ధిదారునికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శనివారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ బండారు శైలజ ఆగిరెడ్డి, కృష్ణా నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాలకు స్థిర నివాసం లభించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదన్, శంకర్, కిషన్ స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సుబాష్‌నగర్ (యు పి హెచ్ సి) కు ప్రభుత్వ భవనం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరిన డా. నూరీన్ బేగ

**అల్వాల్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి)**సుబాష్‌నగర్ (యు పి హెచ్ సి) వైద్యాధికారి డా. నూరీన్ బేగం గారు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని కలసి, సెంటర్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు స్పందిస్తూ, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, వీరేష్, సదానంద్, ప్రభాకర్, మనోజ్, మమత, జీవితం, శ్రీలత, ఉమాదేవి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13(ప్రజా జ్యోతి)**: జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునఃపరిశీలన (ఎస్ఆర్ఐ)లో భాగంగా రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా వచ్చే పది రోజుల్లో 80 శాతం లక్ష్యంతో ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం నిర్వహించిన కలెక్టర్ దీపక్ తివారీ జిల్లాలో ప్రస్తుతం 68.30 శాతం మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు. మసక ఫోటోలు, లాజికల్ లోపాలు సరిచేసి డబుల్ ఓట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఫారం 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. జిల్లాలో 1133 మంది సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు



పనిచేస్తున్నారని, గుర్తింపు కార్డులు లేని వారికి వెంటనే కార్డులు అందించాలని చెప్పారు. ప్రస్తుతం 946 మంది బూత్ స్థాయి ఏజెంట్లు ఉన్నారని, మిగిలిన నియామకాల కోసం రాజకీయ ప్రతినిధులతో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డీఆర్వో మంగీలాల్, ఆర్డీవో వాసుచంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

### - కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
### - కలెక్టర్ దీపక్ తివారీ

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13(ప్రజా జ్యోతి)**: రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎల్పీజీ డీలర్లు, వివిధ శాఖల అధికారులతో గ్యాస్ నిల్వలు, సరఫరాపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో గృహ అవసరాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల వసతి గృహాలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. గతంలో మాదిరిగానే బుకింగ్ ప్రకారం గ్యాస్ సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి గ్యాస్ బుక్ చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు




తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ గ్యాస్ సరఫరా సమయంలో శాంతిభద్రతలు కాపాడటం పోలీసుల బాధ్యత అని, బ్లాక్ మార్కెట్ జరగకుండా నిఘా పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్డీవో వాసుచంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

**పదిపరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు**
**పరీక్ష కేంద్రానికి 8:30 గంటలకు చేరుకోవాలి**
**రెండు పరీక్ష కేంద్రాల్లో 495 మంది విద్యార్థులు హాజరు**
**విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు**
**పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదు**
**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుంది**
**బషీరాబాద్ ఎంఈఓ దూసరాములు**

**బషీరాబాద్ మార్చి 13 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం ఎంఈఓ దూసరాములు ఒక ప్రకటనలో మాట్లాడుతూబషీరాబాద్ మండలంలో పదవ తరగతి పరీక్షల కోసం రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఒకటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, రెండవది తెలంగాణ మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. బాలుర పాఠశాల లో 249 మంది విద్యార్థులు, మోడల్ స్కూల్ లో 246 మంది పరీక్ష రాయబోతున్నారు. మరియు అన్ని కేంద్రాలలో విద్యార్థులు పరీక్ష రాయడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగింది. ఫాన్స్, ట్యూబ్స్, శానిటేషన్ పని, తాగునీటి వసతి, సీసీ కెమెరాలు, టాయిలెట్స్, వంటి పనులు పూర్తి అయ్యాయి. ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మరియు తగిన సంఖ్యలో ఇన్విజిలేటర్స్ ను నియమించడం జరిగింది, తహసీల్దార్ 144 సెక్షన్ విధించారు. మెడికల్ సిబ్బంది, పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.



విద్యార్థులు పరీక్ష పాడ్, పెన్నులు, పెన్సిల్, స్కేల్, హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలి, ఎవరూ కూడా మొబైల్ ఫోన్స్, డిజిటల్ పరికరాలు తీసుకు రావద్దు అని ఇప్పటికే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసి మండలంలోఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు.

### కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ ఏఎంసీ చైర్మన్

**బషీరాబాద్ మార్చి 13 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో కేజీవీబీ పాఠశాలను బషీరాబాద్ గ్రామ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి శుక్రవారం అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది, పాఠశాలలోని వంటగాదిని పరిశీలించి వండిన భోజనం నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యత పై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారా లేదని నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరియైన ఆహారం అందించాలని పరిశుభ్రత పాటించాలని, నిల్వ ఉంచిన కూరగాయలు కుళ్లిపోయినట్లు ఉన్నాయని, కూరగాయలు పంపిణీ చేసేదిఎవరు నాణ్యతమైన కూరగాయలు తీసుకొని రావాలని సూచించారు. మధ్యాహ్న భోజనం బియ్యాన్ని సక్రమంగా శుభ్రం చేసి విద్యార్థులకు వండి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు సరియైన హారం అందించాలని పరిశుభ్రత పాటించాలనే బషీరాబాద్ పాఠశాల కేజీవిబి హెచ్ఎం సునీతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ టాకూర్, రాజు కులకర్ణ, సాయిలు గౌడ్, నరేష్ చౌహాన్, దన్ సింగ్,



## కోట మైసమ్మ దేవాలయం నిర్మాణంకై భూమి పూజ



**తలకొండపల్లి మార్చ్14 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కోట మైసమ్మ తల్లి దేవాలయం నిర్మాణంకై శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో చీపునుంతల గ్రామస్థులు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి

### -గ్రామంలో సిసి రోడ్డు పనులు
### -గ్రామ సర్పంచ్ పరుశురాం



**తాండూరు మార్చ్ 13 ప్రజా జ్యోతి:** – తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులు కొనసాగుతున్నాయని గ్రామ సర్పంచ్ పరుశురాం గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. అదేవిధంగా స్థానిక పాఠశాల ప్రాంగణ నిర్మాణం కూడా త్వరలోనే పూర్తి కానుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందిస్తూనే గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పప్పి, తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్ 20లోపు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13(ప్రజా జ్యోతి)**: జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేసి ఏప్రిల్ 20లోపు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, వేసవి కార్యాచరణ ప్రణాళిక, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలపై హౌసింగ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో మంజూరైన 12,863 ఇందిరమ్మ ఇళ్లలో 8,546 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. మిగిలిన అన్ని ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేసి నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. గుడిసెలు ఉన్న 621 గ్రామాల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఇంకా ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించి నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రపరుస్తూ గ్రామాల్లో నాణ్యమైన త్రాగునీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఈఈలు రవికుమార్, సురేష్, హౌసింగ్ పీడీ సయ్యద్ మొక్రం బాబా తదితర అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బిల్లు ఇప్పించండి తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి వినతిపత్రం అందించిన రాజశేఖర్



**బషీరాబాద్ మార్చి 13 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో రైతు వేదిక నందు శుక్రవారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంలో ఎమ్మెల్యేకు డేటా ఎంట్రీ బిల్లులు మంజూరు చేయాలని రాజశేఖర్ వినతి పత్రం అందించడం జరిగింది, గత సంవత్సరం నవంబర్ నెలలో కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ బిల్లు 57 మందికి ఇవ్వవలసి ఉంది గత ఏప్రిల్ నెలలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించాం ఇంతవరకు డేటా ఎంట్రీ బిల్లు మంజూరు కాలేక పోయింది కాబట్టి ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి పై అధికారులకు ఫోన్ చేసి మీ బిల్లులు వచ్చేటట్లు చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని రాజశేఖర్ తెలిపారు.

## బషీరాబాద్ నూతన ఎస్ఐ గా శ్రీశైలం యాదవ్




**బషీరాబాద్ మార్చి 13 ప్రజా జ్యోతి** బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ గా శ్రీశైలం యాదవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించాం ం.ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ నుమాన్ అలీ వికారాబాద్ ఎస్పీ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో శ్రీశైలం యాదవ్ నియమించారు. బాధ్యతలుస్వీకరించిన అనంతరం ఎస్ఐ శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు పోలీసులతో సహకరించి చట్టాన్ని గౌరవించాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లోకి దుర్గంచెరువు సర్పంచ్ లావణ్య మోహన్



**మోమిన్‌పేట్. మార్చి 13 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండలంలోని దుర్గంచెరువు గ్రామ సర్పంచ్ లచ్చవొళ్ళ లావణ్య మోహన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ యాదవ్ ఆమెకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరిక తెలంగాణ శాసన సభా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మరియు మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల అభివృద్ధి కోసం పార్టీ చేస్తున్న కృషి తనను ఆకర్షించడంతో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు లావణ్య మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, లావణ్య మోహన్ పార్టీలో చేరడం వల్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు సేవ చేయాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుర్గంచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

### - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13(ప్రజా జ్యోతి):** జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడనున్న పదో తరగతి (ఎస్ ఎస్ సి) పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 69 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి.) అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డీజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు వంటి నిషేధిత వస్తువులను తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" తెలిపారు.

# మరికల్ వివో శ్రీనివాస్ మహిళా సంఘాలతో కోటి 50 లక్షల భారీ మోసం

**-వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలో భారీ కుంభకోణం**
**- మరికల్ ఎస్‌బీ లో వెలుగుచూసిన కోటిన్నర రూపాయల మోసం.**
**- మహిళా సంఘాల సభ్యులకు తెలియకుండానే సీసీ లోన్ల పేరిట భారీ దోపిడీ.**
**- నిందితుడు వీఓ శ్రీనివాస్ మహిళా సంఘాలకు పొంతన లేని సమాధానాలు**
**- డబ్బుతో లీడర్లను కొనవచ్చు కానీ ప్రజలని కొనలేవు అంటున్న గ్రామస్తులు**





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 13:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ భారతీయ స్టేట్ బ్యాంక్ పరిధిలో ఉన్న 80 నుంచి 90 డ్వాక్రా మహిళా సంఘాల వివోఏ శ్రీనివాస్ భారీ మోసానికి పాల్పడడం జరిగింది. డ్వాక్రా మహిళా సంఘాలపై వివోఏ శ్రీనివాస్ సంఘ సభ్యులకు తెలియకుండానే వారిపై సిసిఎల్ లోన్లు అంతేకాకుండా లోన్లు ఇప్పిస్తూ బ్యాంకులో డిపాజిట్ చేయాలని 1 లక్ష నుంచి 2 లక్షలు వసూలు చేసి తనే తీసుకోవడం, 15 లక్షలు లోను ఇప్పించి వారికి 10 లక్షల మాత్రమే ఇవ్వడం ఇలా అన్ని సంఘాలపై వసూలు చేసి భారీ మోసానికి పాల్పడడం జరిగింది. మహిళా సంఘాలకు అకౌంట్ బుక్కులు కానీ మెయింటెనెన్స్ రిజిస్టర్, మినిట్స్ బుక్స్ ఏమి ఇవ్వకుండా తన దగ్గరే పెట్టుకుంటూ తన ఇష్టానుసారంగా డబ్బులు విత్ డ్రా చేయడం బ్యాంకుకెళ్లి అన్ని తానే చేసి మహిళా సంఘాలకు తెలియకుండానే విత్ డ్రా చేసుకొని తీసుకున్నాడు. గ్రామంలో భారీగా మహిళా సంఘాలను మోసం చేస్తూ పేద మహిళల పొదుపు సొమ్ముపై కక్కుర్తి పడ్డ మరికల్ వివో శ్రీనివాస్, ఏకంగా కోటిన్నర రూపాయల మేర భారీ మోసానికి పాల్పడ్డాడు. మరికల్ ఎస్‌బీఐ బ్యాంకు వేదికగా సుమారు 80 మహిళా సంఘాల కు పేరుకే ఇద్దరు వివోలు ఉండగా అన్ని సంఘాలను అదుపులో పెట్టుకుని ఏమి తెలియని సంఘాల లీడర్లని చూసి వారికి మాయ మాటలు చెప్పి కాళీ తీర్మానం పేపర్ల పై ముందే సంతకాలు చేయించి వారికి తెలియకుండా ఈ దోపిడీకి పాల్పడుతున్నాడు. చౌడాపూర్ మండలం మరికల్ గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో భారీ ఆర్థిక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చే సీసీ లోన్లను ఆసరాగా చేసుకుని విలేజ్ ఆర్గనైజర్ వివో శ్రీనివాస్ భారీ స్కామ్‌కు తెరలేపాడు. సుమారు 80 మహిళా సంఘాల సభ్యులకు కనీసం సమాచారం లేకుండా, వారి సంతకాలను ఫోర్జరీ చేసి కోటి 50 లక్షల రూపాయల రుణాలను మహిళా సంఘాలకు మాయమాటలు చెప్పి ఒక్కొక్క సంఘంలో లక్షలాదిగా సంఘ సభ్యులకు తెలియకుండా తీసుకోవడం జరిగింది. బ్యాంకులో డిపాజిట్లు చేయాలని నమ్మబలికి, సీసీ లోన్ల మొత్తాన్ని తన సొంత అవసరాలకు మళ్లించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు సంబంధం లేని అప్పులు తమ పేరిట ఉండటంతో మహిళా సంఘాల సభ్యులు షాక్‌కు గురయ్యారు. తమ పొదుపు సొమ్ము ఏమైందో తెలియక, అప్పుల ఊబిలోకి నెట్టబడ్డామని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ భారీ మోసంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలని, నిందితుడు శ్రీనివాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీని వెనుక ఇంకా ఎవరి హస్తమైనా ఉందా అనే కోణంలో ఆలోచిస్తున్నారు. దీనిపై అధికారులు విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# అప్పు చెల్లించాలంటూ హుకుం జారీ చేసిన వడ్డీ వ్యాపారి!

### -అవమానంతో ఆత్మహత్య చేసుకున్న మహిళ
### -విచారణ చేపట్టిన కరణ్ కోట్ పోలీసులు

**తాండూరు మార్చ్ 13 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామానికి చెందిన ఓ వడ్డీ వ్యాపారి వేధింపులు భరించలేక మహిళా ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం రోజు చోటు చేస్తుంది. కరణ్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్ తెలిపిన ప్రకారం. తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామానికి చెందిన అగ్గనూర్ లక్ష్మి (38) అనే మహిళ అదే గ్రామానికి చెందిన హన్మంత్ రెడ్డి వద్ద నుంచి వ్యవసాయ పనుల పెట్టు బడి కోసం వడ్డీ చెల్లించేలా ఒప్పందం చేసుకుని రూ 1 లక్షల రూపాయలు (డబ్బులు) తీసుకున్నట్లు, మృతురాలి భర్తతోపాటు స్థానికులు చెప్పారని వివరించారు. ఇట్టి డబ్బులు వడ్డీతో సహా ఇప్పుడే ఇవ్వాలని శుక్రవారం రోజు ఉదయం 10 గంటల ప్రాంతంలో మృతురాలి ఇంటికి వెళ్లిన హనుమంత్ రెడ్డి, లక్ష్మి దంపతులిద్దరూ ఒత్తిడి పెంచి ఎలాగైనా డబ్బులు వడ్డీతో సహా చెల్లిస్తేనే ఇక్కడి నుండి వెళ్తామంటూ తెగేసి చెప్పడంతో తీవ్ర అవమానానికి గురైన మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులు చెప్పారని గుర్తు చేశారు. ఇది గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు ఆ మహిళాను తాండూర్ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన ఆ మహిళ మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. ఒకప్పుడు ఇచ్చిన డబ్బును తిరిగి చెల్లించాలని ఒత్తిడి పెంచడం మూలంగా అవమానానికి గురైనట్లు భావించిన ఆ మహిళ విషం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీస్ లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

